క్లుప్తంగా

ఏర్పాట్లన్నీ వృథా


జీపీ వద్ద ఏర్పాటు చేసిన సభా వేదిక

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో మంగళవారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి వస్తున్నారనే సమాచారం మేరకు అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది రాత్రి నుంచి జీపీ ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశారు. సమయానికి కలెక్టర్ కార్యక్రమం రద్దు కావడంతో గ్రామస్తులు నిరుత్సాహానికి గురయ్యారు.

ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పూరెల్ల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజీ హరీశ్, నాయకులు నాగుల రాజశేఖర్‌గౌడ్, గోనెపల్లి బాలాగౌడ్, కోల రమేశ్, రాల్లబండి సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పొడేటి శంకర్‌గౌడ్, నేరెళ్ల ఆంజనేయులుగౌడ్ పలువురు పాల్గొన్నారు.

భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గన్నేరువరం: మండలంలోని మైలారంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామానికి చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులై భూ కబ్జా చేశారని, అంతే కాకుండా భూమి చదును చేస్తున్నారని, ప్రజావాణిలో కలెక్టర్, మండలంలోని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని సంబంధిత భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. సమావేశంలో శ్రీనివాస్, వెంకటమల్లు, అంజయ్య, రవి, చిట్టు, బాలయ్య, దేవయ్య, అనిల్, రాజ్‌కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన ధరిపెల్లి మల్లమ్మ(80) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మల్లమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తితో 2వ తేదీన పురుగు మందు తాగింది. కుటుంబీకులు గమనించి వెంటనే కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా చల్లూరు నుంచి మల్లారెడ్డిపల్లికి వెళ్తుండగా ఇసుక లోడ్‌తో రెండు ట్రాక్టర్లు తారసపడ్డాయి, ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండటంతో ట్రాక్టర్లతో పాటు డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేశామన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

రేషన్ బియ్యం..

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ స్టేజీ వద్ద మంగళవారం సాయంత్రం రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని ఎస్సై సురేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన కందుకూరి మహేశ్‌బాబు బియ్యాన్ని లారీలో మహారాష్ట్రకు తరలిస్తున్నాడనే సమాచారం మేరకు తనిఖీలు చేశామని, పట్టుకున్న లారీని రామడుగు పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, ఎన్ని క్వింటాళ్ల బియ్యమో వే బ్రిడ్జిపైనే తెలుస్తుందని వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

తాత్కాలిక మరమ్మతులతో సరి..

- అలుగు పారితే అంతే
- వర్షాలకు కనపర్తి–వీణవంక గ్రామాల మధ్య తెగిన రోడ్డు
- మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలు
- అటకెక్కిన వంతెన ప్రతిపాదనలు
- బేతిగల్‌లో శిథిలావస్థలో కల్వర్టు


బేతిగల్ గ్రామంలో శిథిలావస్థలో కల్వర్టు


వర్షాలకు తెగిపోయిన రోడ్డు

వీణవంక: పాలకుల అలసత్వమా లేక అధికారుల నిర్లక్ష్యమోగానీ రెండు గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. ఏడాది క్రితం తెగిన రోడ్డును ఇంతవరకు పట్టించుకున్న నాథుడే లేడు. తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మళ్లీ రోడ్డు ఎప్పుడు తెగిపోతుందోనని ప్రజలు కలవరపడుతున్నారు. ఏడాది క్రితం కురిసిన వర్షాలకు కనపర్తి నుంచి మండల కేంద్రానికి వెళ్లే దారిలోని కల్వర్టు వద్ద సుమారు 100 మీటర్ల మేర రోడ్డు ధ్వంసమైంది. ఈ దారి గుండా బేతిగల్, కనపర్తి గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు. రోడ్డు తెగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో అధికారులు తాత్కాలిక మరమ్మతు చేశారు. ఇరవై రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు కొంత మేర తెగిపోవడంతో రెండు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మిస్తే ఎగువ నుంచి వచ్చే వరద వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు మొరపెట్టుకున్నారు. కానీ ఇంతవరకు స్పందన లేకపోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు.

ఇరుకుగా కల్వర్టు

బేతిగల్ గ్రామంలోని ఊర చెరువు పూర్తి స్థాయిలో నిండి అలుగు పారితే దిగువన ఉన్న కనపర్తి మీదుగా వరద వీణవంక చెరువులోకి చేరుతుంది. అయితే కనపర్తి శివారులోని కల్వర్టు ఇరుకుగా ఉండటంతో వర్షాలకు కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ ఊర చెరువు నుంచి భారీ స్థాయిలో వరద వస్తే మళ్లీ తెగిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బేతిగల్–జమ్మికుంట ప్రధాన రహదారి ఊర చెరువు మత్తడి వద్ద నిర్మించిన కల్వర్టు పూర్తిగా శిథిలావస్థలోకి చేరింది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

పట్టించుకోవడం లేదు

గతంలో కురిసిన వర్షాలకు కనపర్తి నుంచి వీణవంకకు వెళ్లే దారి తెగిపోయింది. ఏడాది గడుస్తున్నా ఇంతవరకు శాశ్వత పరిష్కారం చేయలేదు. వంతెన నిర్మిస్తే ఎగువ నుంచి వచ్చే వరద దిగువనకు సులువుగా వెళ్తుంది. ఇప్పుడు భారీ వర్షాలు కురుస్తే మళ్లీ రోడ్డు తెగిపోయే ప్రమాదం ఉంది. గతంలో సమస్యను అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం. కానీ ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదు. నిత్యం మండల కేంద్రానికి బేతిగల్, కనపర్తి గ్రామాల ప్రజలు దారి గుండా వెళ్తారు. అధికారులు స్పందించి వెంటనే వంతెన నిర్మించాలి

– దేవేందర్‌రెడ్డి,
మాజీ ఉపసర్పంచ్, కనపర్తి

కల్వర్టు నిర్మాణం కోసం రెండేళ్ల క్రితం అధికారులు ప్రతిపాదనలు పంపినా ఇంతరవరకు మోక్షం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కనపర్తిలో వంతెన, బేతిగల్‌లో నూతన కల్వర్టు నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట – కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు

12761:	తిరుపతి– కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	05.26 గంటలకు
17003:	రామగిరి మేము ఎక్స్‌ప్రెస్– కాజీపేట్– సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ –హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ – భద్రాచలం టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ –సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిన్ ఎక్స్‌ప్రెస్ – హైద్రాబాద్ టూ హజరాయ్ నిజామోద్దిన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్– సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్– సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
116093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ,శని)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ – సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్– కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు

జమ్మికుంట – కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు రైళ్లు

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్– రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ – సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్– బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ – సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్ టౌన్ టూ భద్రాచలం	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది,సోమ,గురు) – శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)–లక్నో జంక్షన్ –ఎంజీఆర్ చెన్నైసెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్– సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్– దానాపూర్ టూ సికింద్రబాద్	17.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్– నిజామొద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్ –బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్ తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు,శుక్ర) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు


చెరువును పరిశీలిస్తున్న చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, తదితరులు


హుజూరాబాద్ పట్టణంలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు, తదితరులు

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మంగళవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఉన్నతాధికారులు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో పనులు, నాటుతున్న మొక్కల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారంగా పనులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఇంకుడుగుంతలను పరిశీలించారు. క్లోరినేషన్, బ్లీచింగ్, జంగిల్ క్లియరెన్స్, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు, విద్యార్థులకు కార్యక్రమంపై వివిధ రకాల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. అక్కడక్కడ మొక్కలు నాటారు. మానవ మనుగడకు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా చేసే బాధ్యత, సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మాట్లాడుతున్న జమ్మికుంట కమిషనర్ అయాజ్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: పేదలు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఆరు గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతోపాటు పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ అమలవుతుందని, అర్హులై మాఫీ కాని రైతులు వ్యవసాయశాఖ అధికారులు సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలవుతాయన్నారు. అనంతరం రైతువేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్, ఏవో కిరణ్మయి, ఏపీఎం లావణ్య, ఎంపీవో శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

కుంకుమ పూజలు



గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీ మానసాదేవి ఆలయంలో మంగళవారం కుంకుమపూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, అర్చకులు పెండ్యాల అమర్‌నాథ్‌శర్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● క్రికెట్ కిట్ అందజేత

గన్నేరువరం: ఎంజేఆర్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జంగపల్లి యువతకు బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి మంగళవారం క్రికెట్ కిట్ అందజేశారు. చదువుతో పాటు ఆటల్లో యువత ప్రతిభ చూపాలన్నారు. క్రీడల్లో రాణించేందుకు యువతకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పర్శరాం, గీకురు ఆంజనేయులు, కోతి అంజన్న, అటికం రాంచంద్రం, బామండ్ల రాజు, సంతోష్, కోతి రాజు, చింతల సంపత్, శ్రీనివాస్, కిరణ్, అమర్, శ్రీనివాస్, వెంకటేశ్, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

● 'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలి

జమ్మికుంట: అర్హులకు నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను సందర్శించారు. అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయాలన్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు పంపిణీ చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని ఆరోపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకుంటే పేదలతో కలిసి ఇళ్లు ఆక్రమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, సంపత్‌రావు, దండిగారి సతీశ్, సదానందం, సంజీవరెడ్డి, రావుల ఓదేలు, హరీశ్, బాలుతోపాటు పాల్గొన్నారు.

● హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

ఇల్లందకుంట: మండల వ్యాప్తంగా ప్రజలు విషజ్వరాలతో అల్లాడిపోతున్నారని బీజేపీ యువమోర్చా సీనియర్ నాయకుడు మట్ట పవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రభుత్వ వైద్యులు పల్లెల్లో పర్యటించి ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షించి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు, జాగ్రత్తలను వివరించాలన్నరు. జిల్లా ఉన్నత వైద్యాధికారులు మండలానికి కావాల్సిన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని డిమాండ్ చేశారు.

● బస్సు పాసులు పంపిణీ

సైదాపూర్: ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కోరారు. మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూతురు విద్యాన్‌రెడ్డితో కలిసి దివ్యాంగులకు ఉచిత బస్‌పాసులను పంపిణీ చేశారు. శుభాకార్యాలు, దేవాలయాల సందర్శనకు, కార్గో సేవలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంత చంద్రయ్య, గున్నాల కృష్ణమూర్తి,దాసరి శివరాములు,టైలర్ రాజు,దాసరి రాజయ్య, దొమ్మటి సుధాకర్ తదితరులున్నారు.

● తహసీల్దార్‌కు ఫిర్యాదు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కేశవపూర్ సమీపంలోని సర్వే నంబర్ 640లో భూమి కొనుగోలు చేయగా పక్కన ఉన్న వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన నూక జగదీశ్వర్, పైత వేణుగోపాల్, మారుముల రవి, సరిసేటి మల్లయ్య, బిట్ల అశోక్ మంగళవారం తహసీల్దార్ రమేశ్‌కు ఫిర్యాదు చేశారు. నేదురు చిన్నయ్య నుంచి మూడెకరాల ఇరవై నాలుగు గుంటలు కొనుగోలు చేశామని, ఇబ్బందులకు గురిచేస్తున్నావారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

● దళిత మహిళను హింసించిన సీఐని ఉద్యోగం నుంచి తొలగించాలి

చిగురుమామిడి: హైదరాబాద్‌కు కూతవేటు దూరంలోని షాద్‌నగర్ పట్టణంలో దళిత మహిళను హింసించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సొంబారి కొంరయ్య డిమాండ్ చేశారు. మంగళవారందళిత సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేడ్కర్‌కాలనీలోని రవీందర్ ఇంట్లో డబ్బు, నగలు పోయాయనే అభియోగంతో మహిళను శారీరకంగా చిత్రహింసలకు గురిచేయడం దారుణమని, సీఐ, కానిస్టేబుళ్లను ఉద్యోగం నుంచి తొలగించి బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు కేటాయించాలన్నారు. న్యాయం చేయకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.దళిత సంఘాల నాయకులు అందె స్వామి, మాంకాళి కొంరయ్య, కనకం పుల్లయ్య, బోనగిరి రాజ్‌కుమార్, జగన్ రాజు, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

● మొక్కుబడిగా వైద్యశిబిరం

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామ ప్రజలు జ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్యాధికారులు మంగళవారం మొక్కుబడిగా ఏఎన్ఎంల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించేందుకు వైద్యాధికారి హాజరు కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలే పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో రెండు రోజుల క్రితం ఓ బాలుడు డెంగీ బారినపడగా వైద్య సిబ్బంది స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సర్వే చేపడుతూ, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

● ఖాతాదారులకు డబ్బులు చెల్లించాలి

జమ్మికుంట: సహారా ఇండియా ఏజెంట్లు, ఖాతాదారులకు డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఎం. రమేశ్, శ్రీధర్, సాంబయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో మాట్లాడారు. డిపాజిట్ సొమ్మును చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, సెంట్రల్ రిజిస్ట్రార్ కోపరేటివ్ సొసైటీ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఖాతాదారులకు చెల్లింపు చేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఏడాది కిందట ప్రకటించారు. కానీ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఖాతాదారులు డబ్బులు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని మాట్లాడడం సరికాదన్నారు. ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, లక్ష్మిపతి, అనిల్, శ్రీనివాస్, సంపత్, ఏజెంట్లు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

● నియామకం

రామడుగు: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన లంక నర్సింగ్‌ను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మండల శాఖ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు.

జయశంకర్‌సార్‌కు నివాళి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి తెలంగాణ ఉద్యమంలో సార్ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, టీచర్లు, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


శంకరపట్నం: నివాళి అర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు

ఏరియా ఆసుపత్రిపై నిర్లక్ష్యం వహించొద్దు

- వంద పడకల ఆసుపత్రికి పూర్తిస్థాయి వైద్యులను కేటాయించండి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్: హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించొద్దని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆసుపత్రిని సందర్శించి రోగుల వివరాలు, వైద్య సేవలను తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసుపత్రులకు అత్యాధునిక పరికరాలను సమకూర్చిందని, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆరుగురు గైనకాలజిస్టులు ఉండేవారని, ప్రస్తుతం ఒకే గైనకాలజిస్ట్ ఉన్నారని గతంలో మాదిరి హుజూరాబాద్‌కు ఆరుగురు, జమ్మికుంటకు ఇద్దరు గైనకాలజిస్టులను, ఇతర డాక్టర్లు, సిబ్బందిని కేటాయించాలన్నారు. హుజూరాబాద్ చుట్టుపక్కల మండలాల ప్రజలు వైద్యం కోసం వస్తారని ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీనివాస్, కిషన్, రమేశ్, ముత్యంరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్ చిన్నచెరువు–పెద్ద చెరువు లింక్ కెనాల్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని, వెంటనే నిధులను మంజూరు చేయించాలని వినతిపత్రం సమర్పించారు.


వీణవంకలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తదితరులు

తులం బంగారం అటకెక్కింది

హుజూరాబాద్‌రూరల్/వీణవంక: కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందజేస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీని వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయి కానీ తులం బంగారం మాత్రం అటకెక్కిందన్నారు. హుజూరాబాద్, వీణవంక ఎంపీడీవో కార్యాలయాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కొండాల్‌రెడ్డి, ఎంపీడీవో సునీత, కౌన్సిలర్లు, వీణవంక తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో శ్రీధర్, ఆర్ఐ రవి, పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సెంటర్‌లోని పిల్లలకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేశారు. ఈకార్యక్రమానికి ఎంపీడీఓ కృష్ణప్రసాద్ హాజరయ్యారు. అనంతరం జీపీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ శారద, ఎంపీఓ ప్రభాకర్, ఏపీయం సుధాకర్ పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని బాలజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు గర్భిణులకు బ్రెడ్, డ్రైఫ్రూట్స్, బిస్కట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి రాజేశ్ పవార్, సత్యనారాయణ, రాజు, కృష్ణహరి, ల్లూరి జితేందర్, ల్లాల జగన్, రజిత పాల్గొన్నారు. దేశాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్‌రావు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

గన్నేరువరం: తల్లిపాలు బిడ్డకు అమృతమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆశ్రత్ సుల్తానా అన్నారు. మండలంలోని చొక్కారావుపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి ఉపేందర్, కార్యదర్శి ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్ శారద తదితరలు పాల్గొన్నారు.


చొప్పదండి: గర్భిణులు, బాలింతలకు డ్రై ఫ్రూట్స్ అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

బదిలీపై వెళ్లినవారికి సన్మానం



జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్యానాయక్, సూపర్ వైజర్స్ లక్ష్మణ్, ఏఎంఎస్ సాబీర్ బాబా ఇటీవల బదిలీపై వెళ్లారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో వీడ్కోల్ సమావేశం నిర్వహించారు. కార్యలయం సిబ్బంది, అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, అడ్తి, ఖరీదు, వ్యాపారస్తులు, గుమస్తాలు, హమాలీ, దడువాయిలు, కార్మికులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి ఆర్. మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.